కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో రూ.11.5 కోట్లతో ఎంఆర్ఐ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రూ.11.5 కోట్లతో ఎంఆర్ఐ (మెగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్) మిషన్‌ను అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామమని, నూతన ఎంఆర్ఐ ద్వారా జీజీహెచ్‌లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత పేర్కొన్నారు. గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత..జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, కాకినాడ ఏఎంసీ చైర్మన్ పి.వెంకట లక్ష్మి, జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి జీజీహెచ్ ఎమర్జెన్సీ బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఆర్ఐ మిషన్ ను లాంఛనంగా ప్రారంభించారు. జీజీహెచ్ వైద్యాధికారులు, ఎంఆర్ఐ మిషన్ ఇంజనీర్లతో మాట్లాడి నూతన ఎంఆర్ఐ పనితీరును ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ హెచ్. విజయ్ కుమార్, డీసీఎస్ ఆర్ఎంవో డాక్టర్ అనిత, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ సీహెచ్ పుష్కర రావు, రేడియాలజీ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ బి.అనురాధ, ఎఆర్ఎంవో డాక్టర్ పి.రాహుల్, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4వ రోజుకు చేరిన సూర్యచంద్ర దీక్ష

విశాలాంధ్ర - జగ్గంపేట : పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దంపతులు చేస్తున్న ఆమరణ నిరాహారదీక్ష 4వ రోజుకు చేరుకుంది. జగ్గంపేట మండలం రాజపూడిలో ప్రారంభించిన నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. దీక్ష చేస్తున్న సూర్యచంద్ర దంపతులకు జగ్గంపేట నియోజకవర్గంలోని జనసైనికులు గురువారం సంఘీభావం తెలిపారు. పంటలు నష్టపోయిన మండలంలోని మన్యంవారిపాలెం, రాజపూడి, జె. కొత్తూరు, తదితర గ్రామాల రైతులు నిరాహార దీక్ష స్థలానికి చేరుకుని మద్దతు ప్రకటించారు. గండేపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది దీక్ష శిబిరానికి చేరుకుని 6 సెక్షన్ల నోటీసులను అందజేశారు. తాళ్లూరు పంపు హౌస్ వద్ద ఉన్న సబ్ స్టేషన్ రూమ్ లోనికి వెళ్లినందుకు ఆ శాఖ అధికారులు కేసు పెట్టడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నోటీసులు అందించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రైతుల సమస్యపై పోరాడుతుంటే కేసులు పెడతారా అని ప్రశ్నించారు.

ఎంపీటీసీ నానిని సన్మానించిన గ్రామస్థులు

విశాలాంధ్ర - జగ్గంపేట : వివిధ సేవా కార్యక్రమాల ద్వారా గ్రామంలోని నిరుపేదలకు సహాయ పడుతున్న రాజపూడి ఎంపిటిసి నంగన శివ నాగేంద్ర అలియాస్ నానిని గురువారం గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన నంగన నాని గత 5 ఏళ్ళుగా వికలాంగులను గోకవరం ఆసుపత్రికి తీసుకువెళ్ళి సర్టిఫికెట్స్ చేయించారు. అలా సేవా కార్యక్రమం చేస్తున్న ఆయన 2022లో రాజపూడి 1ఎంపీటీసీగా 586 ఓట్ల మెజార్టీతో వైసిపి తరుపున పోటీ చేసి గెలిచారు. అప్పటి నుంచి గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మించి తక్కువ ధరకు త్రాగునీటి అందిస్తున్నారు. జగనన్న కోసం మీ నంగన నాని సేవా సంఘం ఏర్పాటు చేసి సొంత వెహికల్ ద్వారా ప్రతి ఇంటికి ఫిల్టర్ వాటర్ పంపిణీ చేస్తున్నారు. సుమారు 146 మందికి వికలాంగుల సర్టిఫికెట్స్ చేయించినందుకు నానిని వారు పూలమాలలు, శాలువాలతో సన్మానించి, వారికి వచ్చే వైఎస్ఆర్ పింఛను కానుకలో కొంత సొమ్మును సేవా సంఘానికి సహాయంగా అందించారు. వివిధ కారణాలతో మృతి చెందిన నిరుపేద కుటుంబంలోని వారికి వైయస్సార్ భీమా రాకపోవడంతో ఆ కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కిరాణా సరుకులు, సంఘం ద్వారా పంపిణీ చేశారు.

డయాలసిస్ రోగికి అమలాపురం వెళ్లి పెన్షన్ అందజేత

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామంలో నాగ బత్తుల ప్రసాద్ అమలాపురం కిమ్స్ హాస్పిటల్స్‌లో డయాలసిస్ చికిత్స పొందుతున్నారు. వలంటీరు పండు లిఖిత గోపవరం నుంచి అమలాపురంలోని కిమ్స్‌కు వెళ్లి పింఛను అందజేశారు. లిఖితను గ్రామ సర్పంచ్ కుంచే బుల్లియ్య (బాబాయ్) అభినందించారు.

ఎంపీ గ్రాంట్స్‌తో పనులు ప్రారంభం

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం విలసవిల్లిలో ఎంపీ గ్రాంట్స్ రూ.5 లక్షలతో వీవర్స్ కాలనీలో సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి కొబ్బరి కాయ కొట్టి పనిని ప్రారంభించారని తెలిపారు. వైఎస్సార్ సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సలాది సతీష్, కోలా ఏసు, ముత్యాల వెంకట నారాయణ, గెద్దం సాయి, పుత్యల ఏసు, గంపల బున్ని, పిచ్చిక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సారా తయారీ - ఇరువురి అరెస్ట్

విశాలాంధ్ర -తాళ్ళపూడి/గోపాలపురం : తాళ్ళపూడి, గోపాలపురం పోలీసులు సారా తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు జరపగా, 350 లీటర్ల నాటు సారా, 2200 లీటర్ల బెల్లపు ఊటతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వివరాలలోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కొవ్వూరు డిఎస్పి వి.ఎస్.ఎన్ వర్మ పర్యవేక్షణలో తాళ్ళపూడి ఎస్సై కె.వి.రమణ, గోపాలపురం ఎస్సై కర్రీ సతీష్ కుమార్, తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది అన్నదేవరపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని, తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువ వద్ద సారా తయారీ బట్టీలపై దాడులు నిర్వహించారు. గోపాలపురం మండలం భీమోలు గ్రామానికి చెందిన బెజవాడ రవీంద్ర, గోపిరెడ్డి పోసియ్య అక్రమంగా నాటు సారాను తయారు చేసి విక్రయిస్తున్నారన్న సమాచారం తో ఆకస్మిక దాడులు జరిపారు. తాళ్ళపూడి పోలీస్ మరియు ఎస్.బి సిబ్బంది కి వచ్చిన సమాచారం మీరకు జరిపిన దాడుల్లో వారి వద్ద నుండి 350 లీటర్ల సారాను, 2200 బెల్లపు వూట, 4 గ్యాస్ స్టవ్‌లు, 6 అల్యూమినియం పాత్రలు, 11 ప్లాస్టిక్ డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు ముద్దాయిల పై కేసు నమోదు చేసి కోర్ట్ కు హాజరు పరిచినట్లు ఎస్సై రమణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సీతానగరం: రోడ్డు ప్రమాదంలో అక్కడికి అక్కడే వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని సీతానగరం కైలాసగిర సమీపంలో గురువారం ఏటిగట్టు పై ప్రమాదం జరగడంతో రక్తపుమడుగులో ఉన్న వ్యక్తిని చూసి గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. దీనితో హుటాహుటీన ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే ప్రమాదానికి గురైన వ్యక్తి మరణించడంతో ఎస్ఐ దర్యాప్తు ప్రారంభించారు. దీనితో మృతుడు వంగలపూడి గ్రామానికి చెందిన పిట్టికా వెంకటేశ్వరరావు తండ్రి పేరు వీర వెంకట సత్యనారాయణ వంగలపూడి ఇసుక ర్యాంపు వద్ద నివాసం ఉంటున్నాడని ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారని తెలిసింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఢీ కొన్న వాహనం ఆటో అని తెలిసింది. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు.

చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై మద్యం కేసు తగదు

విశాలాంధ్ర - అయినవిల్లి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రలపై మద్యం కేసు మోపడం తగదని మండల బిసి నాయకులు గురువారం ముక్తేశ్వరంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకు కొల్లు రవీంద్రను, స్కిల్ డెవలప్ మెంట్ కేసులో బెయిల్ పై బయటకు వస్తున్న చంద్రబాబును తిరిగి జైలుకు పంపాలనే దురుద్దేశంతో మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ అక్రమంగా కొత్త కేసు పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టపర్తి రాజేశ్వరావు, మట్టపర్తి అచ్యుత్, కుడుపూడి దుర్గారావు (బుజ్జి), దంగేటి రమణ, కముజు విజయభాస్కరావు, అప్పారి మహేష్, పెండ్ర ప్రభు, వెలిగట్ల సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

-ఎంపీ వంగా గీతా విశ్వనాథ్

వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - కాకినాడ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమానికి, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తున్నారని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్ పేర్కొన్నారు. గురువారం ఆమె సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి కాకినాడ సిటీ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైయస్సార్సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న తదితరులు హాజరయ్యారు. తొలుత రూ.కోటి 30 లక్షల వ్యయంతో సాలిపేట బాలికోన్నత పాఠశాలలో నిర్మించిన పది అదనపు తరగతి గదులను ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అనంతరం జగన్నాధపురంలోని అన్నవరం సత్యవతి దేవి మహిళా డిగ్రీ కళాశాలలో రూ.50 లక్షల ఎంపీ నిధులు, రూ.30 లక్షల కార్పొరేషన్ నిధులతో నిర్మించిన పింక్ టాయిలెట్, అదనపు తరగతి గదులను వీరు ప్రారంభించారు. అనంతరం 23వ డివిజన్లో రూ.2 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ వారధి నుంచి పెనుగుదురు వంతెన వరకు రూ.3 కోట్లతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రహదారి మరమ్మత్తు పనులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ప్రభుత్వ, స్మార్ట్ సిటీ, కార్పొరేషన్ నిధులను వినియోగించి ప్రజల అవసరాలకు అనుగుణంగా కాకినాడ సిటీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన పాలనా సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఇందుకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో నాడు -నేడు పథకం ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. గడపగడపకు ప్రభుత్వంలో భాగంగా ప్రజల్లోకి వెళ్ళినప్పుడు 23, 24, 25 డివిజన్లకు చెందిన ప్రజలు మంచినీటి సమస్యను తమ దృష్టికి తీసుకు వచ్చారని, సమస్య పరిష్కారంలో భాగంగా రూ. రెండు కోట్ల వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మాట్లాడుతూ ఆయా అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు ఇసుకొండ పట్టాభిరామయ్య, రాగిరెడ్డి బన్నీ, నల్లబిల్లి సుజాత, మీసాల దుర్గాప్రసాద్, మీసాల శ్రీదేవి, ఎం జికె కిషోర్, సంగాని నందం, వెలమల మల్లేశ్వరరావు, రోకళ్ళ సత్యనారాయణ, చెవ్వ కుల రాంబాబు, కార్పొరేషన్ ఎస్ఈ సత్య కుమారి, ఈఈ వెంకట్రావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంద్రేగుల సత్యనారాయణ మృతి పార్టీకి తీరని నష్టం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : సీపీఐ సీనియర్ నాయకులు కాంద్రేగుల సత్యనారాయణ మృతి పార్టీకి, ముమ్మిడివరం నియోజకవర్గానికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు అన్నారు. కాంద్రేగుల సత్య నారా యణ దగ్గర ఉన్న కృషి, పట్టుదల, శాంతం నేటితరం కమ్యూనిస్టులు అలవర్చుకోవాలని కోరారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కాంద్రేగుల మృతికి చింతిస్తూ రాష్ట్ర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి సత్తిబాబు, నియోజవర్గ కార్యదర్శి శీలం వెంకటేష్, వనచర్ల విజయ్ కుమార్, పార్టీ జిల్లా సమితి తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పుచేశాడనడం సిగ్గుచేటు

విశాలాంధ్ర - కాకినాడ : చంద్రబాబు హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని అక్రమ కేసు పెట్టటంపై నిరసనగా ఇంద్ర పాలెం ధర్నా చౌక్, అంబేద్కర్ సర్కిల్ వద్ద మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ తెలుగు మహిళలు, తెలుగు దేశం బీసీ కమిటీ నాయకులతో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సుంకర పావని తిరుమల కుమార్ మాట్లాడుతూ రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్‌లో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. నిన్నటికి నిన్న చంద్రబాబుకు బెయిల్ తథ్యమని తెలియటంతో మద్యం టెండరులో అవినీతి జరిగిందని కేసు పెట్టారని పైగా, రాజకీయ సభల్లో పాల్గొనకూడదని, ప్రెస్ మీట్స్ పెట్టకూడదంటూ హైకోర్ట్‌లో పిటిషన్లు వేసి జగన్ రెడ్డి తన పిరికి తనాన్ని చాటుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుత్తుల సూర్యావతి, బొందల రామలక్ష్మి ఎక్స్ జడ్పీటీసీ, రేలంగి వెంకట్ సోషల్ మీడియా కన్వీనర్, రాసం శెట్టి బేబీ, పార్వతి, సత్య, రామలక్ష్మి, రాఘవమ్మ, దుర్గ తదితరులు పాల్గున్నారు.

తన పొలం పేరుపై చట్టవిరుద్ధంగా లోను పొందిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - గోపాలపురం : తప్పుడు ధృవీకరణ పత్రాలను సమర్పించి తన పొలం పేరు మీద బ్యాంకును మోసగించి అప్పు తీసుకొన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పణితల బాలమురళీకృష్ణ, తులసి మాధవిలు గోపాలపురం టొబాకో బోర్డు వేలం కేంద్రం నిర్వహణ అధికారికి ఫిర్యాదు చేశారు. బుధవారం పొలం భూస్వామి బాలమురళీకృష్ణ, తులసీమాధవి విలేకరులతో మాట్లాడుతూ జగన్నాధపురం గ్రామానికి చెందిన ఈర్పిన సుబ్రహ్మణ్యం అనే తన తండ్రి యాదవోలు రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 139 లో 10.34 ఎకరాలు, సర్వే నంబర్134/4లో 3.66 ఎకరాలు భూమిని ఇచ్చారని తులసీ మాధవి తెలిపారు. ఈ 14 ఎకరాల భూమిలో పామాయిల్, జీడి మామిడి తోటలను పెంచుకుంటున్నామని, ఇటీవల కుటుంబ అవసరాలకొరకు దేవరపల్లిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వెళితే మీ పొలం పేరున గత మూడు సంవత్సరాలుగా వర్జీనియా పొగాకు పంటల సాగు నిమిత్తం బల్లె బాలకృష్ణ, అంకిమ రామకృష్ణ, తమిర్చి సురేష్, తమిర్చి మహాలక్ష్మి అనువారు తమ వ్యక్తిగత డిక్లరేషన్ ఆధారం చేసుకుని లోను తీసుకుంటున్నారని మేనేజర్ తెలపడంతో ఒక్కసారిగా కంగు తిన్నారు. తమ పొలం పేరు మీద వేరొక వ్యక్తులకు ఎలాగూ టొబాకోలోను మంజూరు చేశారని గోపాలపురం టొబాకో బోర్డు వేలం నిర్వహణ కేంద్రం అధికారి అమల్ డి సామ్ కోరగా బేరం లైసెన్సు కలిగి ఉన్న వారికి పంటలను సాగు నిమిత్తం లోను మంజూరు చేయడమే మా పని అని ఆయన తెలిపినట్లు చెప్పారు. దీనిపై వేలం నిర్వహణ అధికారికి అక్రమంగా లోను తీసుకుని ప్రభుత్వాన్ని, బ్యాంకులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు బాలమురళీకృష్ణ తులసి మాధవులు తెలిపారు.

ఇంజనీరింగ్ విద్యపై అవగాహన

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డిప్లొమా, ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూకే యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ కుమార్, డాక్టర్ వి రవీంద్ర హాజరై విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అభ్యసించేందుకు మెళకువలు, ఉపాధి అవకాశాలను పొందేందుకు గల మార్గాలను తెలియజేసి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అనురాధ, డైరెక్టర్ అఖిలేష్, ప్రిన్సిపాల్ వైవిఎస్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో దేవ లక్ష్మీకాంతం మృతి

విశాలాంధ్ర - రాజోలు : నియోజకవర్గంలోని మలికిపురం మండలం దిండి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకురాలు దేవ లక్ష్మీ కాంతం (80) గురువారం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సిపిఐ రాజోలు నియోజక వర్గ కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్, సిపిఐ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీకాంతం భర్త దేవ ఆనందరావు సిపిఐ నిర్మాణానికి, గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. లక్ష్మీకాంతం మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు)లో చురుగ్గా పని చేశారు. లక్ష్మి కాంతం మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటు నాయ కులు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఇదేం చోద్యం

-విద్యార్థులు ఆలస్యంగా వచ్చారని కాకినాడ పిఆర్ డిగ్రీ కళాశాల గేట్లు మూసివేత

-వాహనాలు ప్రమాదకరంగా ప్రయాణించే చోట విద్యార్థుల పడిగాపులు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పిఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు గేటు బయట భారీగా కనపడ్డారు. నిత్యం వాహనాలు తిరిగే ఆ రోడ్లో వారు అలా వేచి ఉండడంతో అందరి దృష్టి వారిపై పడింది. నిత్యం రద్దీగా ఉండి వాహనాలు తిరిగే ఆ రోడ్డులో ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని పలు విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుకుంటున్నారు.

ఉప్పాడ చేనేత సహకార సంఘానికి అవార్డు అభినందనీయం

విశాలాంధ్ర - కాకినాడ : 2023 సంవత్సరానికి గాను ఉప్పాడ చేనేత సహకార సంఘానికి డాక్టర్ వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు దక్కడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. డాక్టర్ వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్‌కి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 01న విజయవాడలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులు మీదుగా ఉప్పాడ చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి కంప చేతన్ వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు క్రింద ప్రశంసా పత్రం, జ్ఞాపిక, రూ.10 లక్షల నగదును అందుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు గౌరవార్థం జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి, ఇతర సిబ్బంది ఈ అవార్డు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉప్పాడ చేనేత సహకార సంఘం సభ్యులను, జిల్లా చేనేత, జౌళి అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

ఆరోగ్యాంధ్రపదేశ్ ముఖ్యమంత్రి ధ్యేయం

విశాలాంధ్ర - కిర్లంపూడి : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంకలో గ్రామంలో వైసీపీ నాయకులు దోమాల గంగాధర్ అధ్యక్షతన వైద్యాధికారులు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చంటిబాబుకి దోమాల గంగాధర్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పండ్లు, పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ ప్రతి పేద వాడికి మెరుగైన వైద్యం అందించి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యమన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత నివారణకై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. తహశీల్దార్ కెవి మాధవరావు, ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ, సొసైటీ చైర్మన్ చదలవాడ బాబీ, సర్పంచ్ రాయుడు బాబూరావు, ఎంపీటీసీ గుత్తుర్తి రమణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం పాదయాత్ర

విశాలాంధ్ర - నిడదవోలు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సేవలు దేశానికి ఎంతో అవసరమని టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ నిడదవోలు నియోజకవర్గ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు నిడదవోలు నుండి ద్వారక తిరుమలకు పాదయాత్ర నిర్వహించారు. యాత్ర మార్గంలో టిడిపి కార్యకర్తలను కలుసుకుంటూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఎంత అవసరమో వివరిస్తూ పాదయాత్ర ను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త దాసరి దానయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పాలంగిలో ప్రభుత్వ నూతన భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని పాలంగి గ్రామంలో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆర్ బి కే, సచివాలయం, కళావేదిక వంటి వివిధ ప్రభుత్వ భవనాలను నిడదవోలు ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దానిలో భాగంగా పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బొక్కా గంగిశెట్టి కళావేదికను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. పంచాయతీ నిధులకు, సర్పంచ్ బొక్కా శ్రీనివాస్ కుమారుడు బొక్కా శివకుమార్ ఒక లక్ష యాభై వేల రూపాయలు జోడించి కళావేదిక నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బొక్కా కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు ఎంపీపీ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, ఏ ఎం సి వైస్ చైర్మన్ వెలిచేటి జానకి రామయ్య, మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి కఠారి సిద్ధార్థ రాజు, గ్రామ ఉపసర్పంచ్, ధనిశెట్టి మల్లికార్జున భ్రమరాంబ, కట్టా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అన్న విషయం పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బృహత్తరమైన బాధ్యతను జగనన్న వలంటీర్లు, గృహసారథులపై ఉంచారని, ఈ నెల 9 నుండి ప్రతి గ్రామంలోను వైకాపా నాయకుల పర్యవేక్షణలో జరగాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. గురువారం ప్రక్కిలంకలోని రావిపాటి కళ్యాణమండపంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే విషయంపై తాళ్లపూడి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకుల, కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ పెద్ద ఎల్.ఈ.డి తెరపై చిన్న వీడియో చూపించారు. మంత్రి వనిత వలంటీర్లతో వీడియో వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఈ నాలుగున్నర ఏళ్లలో మీకు గానీ, మీ కుటుంబంలో గానీ ఎవరికైనా మంచి జరిగిందని అనుకుంటేనే మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యంగా చెప్పిన దమ్మున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రజలెవరైనా సమస్యతో వస్తే నాయకులు వారి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. గృహసారథులు, వలంటీర్లంతా కలిసి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల వైకాపా నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపీపీ జె.పోసిరాజు, జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ, ఏ.ఎం.సి వల్లభ శెట్టి శ్రీను, పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యదర్శులు, సచివాలయ కన్వీనర్స్, గృహసారథులు, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాళీకృష్ణకు అవార్డు

విశాలాంధ్ర - దేవరపల్లి: ప్రముఖ పారిశ్రామికవేత్త దేవరపల్లికి చెందిన శ్రీకాకుళపు కాళీ కృష్ణకు అమరజీవి పొట్టి శ్రీరాములు అభ్యుదయ విశిష్ట సేవారత్న అవార్డు అందుకున్నారు. సిరిముప్ప సోషల్ సర్వీస్ సంస్థ 26 వ వార్షికోత్సవ సందర్భంగా ఈ అవార్డు అందజేశారు. తాడేపల్లి గూడెంలో గమిని ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో వాసవి విద్యాసంస్థల అధినేత గమిని సుబ్బారావు ఈ అవార్డును అందజేశారు. శ్రీకాకుళపు కాళీకృష్ణ జిల్లా వాసవి సేవాదళ్ సంస్థ చైర్మన్‌గా అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి జాతీయ సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళపు కాళీ కృష్ణ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. తనకు అవార్డు ఇచ్చి సత్కరించిన సిరిముప్ప సోషల్ సర్వీస్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిముప్ప సంస్థ ఆర్గనైజర్ పెద్దోజు శ్రీనివాస్ జివిఎంఆర్ తీగల బలరామయ్య నారాయణ విశ్వేశ్వర రావు గట్టు సత్యనారాయణమూర్తి వెలగా శ్రీనివాస్ వెలగా సాంబశివరావు, సుతాపల్లి వెంకట రామారావు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

పల్లా నరసయ్య కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర-గోకవరం: గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి పల్లా నరసయ్య ఇటీవల మరణించడంతో గురువారం తంటికొండ గ్రామంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన కుమారులు పల్లా రాజేష్, పల్లా సురేష్, పల్లా నరేష్ లను వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నెహ్రూ మాట్లాడుతూ ఫిషర్మెంట్ సొసైటీ చైర్మన్‌గా, తాటికొండ సొసైటీ డైరెక్టర్‌గా, పంచాయతీ వార్డు సభ్యుడిగా సేవలందించిన దివంగత పల్ల నరసయ్య ప్రస్తుతం జగ్గంపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ సెక్రెటరీగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి అచ్చన్న దొర, బదిరెడ్డి బాబి, దాసరి తమన్న దొర, గుండా శివప్రసాద్, ఈది అశోక్, బదిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Known to all that applicant **Murukurthi Vanajakshi,** W/o. Murukurthi Hanuma Srinivas and Co-Applicant **Murukurthi Hanuma Srinivas,** S/o Sai Baba Murukurthi have been sanctioned a Housing Loan by Repco Home Finance Ltd., for Purchase of Falt

SCHEDULE-A

East Godavari District, Kadiyam Sub Registry, Rajahmundry rural Hukumpeta Grama Panchayath, Hukumpeta Village, Zeroity Dry Old Survey Number 59, New Survey no.458/6 Which is an extent of Ac.1-43 cents of land divided into the residential Lay out plots name and style as "GV NAGAR" out of the said plots one of the plot no.23 is an extent of 243.21 Sqaure yards of site out of in it some extent i.e. 36.66 Square yards of site gifted into the Hukkumpeta panchayath remaining extent is 206.55 Square yards of site and another plot No.24 is an extent of 243.83 Square yards out of in it some of extent of property i.e.,36.66 Square yards of site gifted to the Hukkumpeta panchayat remaining site is 207.17 square yards out of in it on northern side is an extent of 94.16 Square yards consisting as a single plot is an extent of 301.33 Square yards of vacant site bounded by :

East	: 40-0" Feet Width Road	48-0"	Feet
South	:Remaining site in plot no.24	56-6"	Feet
West	:Plot no.7 & 8	48-0"	Feet
North	:Plot no.22	56-6"	Feet

Within the above said boundaries which is an extent of 301.33 Square yards of site out of in it joint undivided unspecified share of 37.66 Square yards of site OR 31.48 Square meters of vacant site with all easementary rights

SCHEDULE-B

Within the above said boundaries there is a construction of residential building name and style as **"RAJI TOWERS"** out of the said building first Floor west facing Flat no.201 which is an extent of 1250 Square feet of plinth area bounded by :

East	:	Corridor, Staircase and lift
South	:	Open to Sky
West	:	Corridor and Staircase and lift
North	:	Open to Sky

Within the above said boundaries flat balconies ,Common Area which is an extent of 1250 square feet of plinth area apartment with electrical service connection ,Water rights electrical service connections is in favor of Murukurthi Vanajakshi and the same to mortgaged by Murukurthi Vanajakshi in favour of Repco Home Finance ltd., Rajahmundry Branch to avail Housing loan for Purchase of Falt Rs.28,57,930/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

MURALI KRISHNA P, Advocate
Office : D No.10-09-15, Opp Post Office, Gowthami Nagar, Kovvur.

రాళ్లపల్లి కుటుంబాన్ని పరామర్శించిన జనసేన ఇన్‌చార్జి ధర్మరాజు

విశాలాంధ్ర-భీమడోలు: గుండుగొలను గ్రామ వాస్తవ్యులు రాళ్లపల్లి భీమేశ్వరరావు తండ్రి రాళ్లపల్లి లక్ష్మణరావు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఉంగుటూరు నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. వారితోపాటు జనసేన నాయకులు వంగ రఘు, ఇనపగుర్తి బాలు, అల్లం సూరి, బెవర నాని, దినేష్, గుండపు వంశీ, గ్రామ జనసైనికులు,తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ డిప్యూటీ సీఈఓకు సన్మానం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా పరిషత్ కార్యనిర్వాహణాధికారిగా పదోన్నతి పై వెళుతున్న నిర్మల జ్యోతిని పెదపాడు తహసీల్దార్ జి. విజయ్ కుమార్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ ఎన్‌విడి. ప్రసాద్ బాబు, గ్రామ రెవెన్యూ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు బి. కోటేశ్వరరావు, సాయల వెంకటేశ్వరరావు, తో పాటు పలువురు గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు అభ్యుదయ సేవారత్న అవార్డు అందుకున్న మండవల్లి సోంబాబు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: పట్టణానికి చెందిన పామర్రు నియోజకవర్గ పరిశీలకులు,మాజీ సర్పంచ్ మండవల్లి విజయ సారధి (సొంబాబు)2023 సంవత్సరానికి గాను పొట్టి శ్రీరాములు అభ్యుదయ సేవారత్న అవార్డును అందుకున్నారు. నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా సిరిమువ్వ సోషల్ సర్వీస్, ఆర్ట్స్ అసోసియేషన్ సంస్థ 26 వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లి గూడెం లోని గమిని ఫంక్షన్ హాల్‌లో ఈ అవార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో సోంబాబుకు అవార్డ్ అంద చేశారు. మండవల్లి సోంబాబు తాతయ్య, విద్యా దాత మండవల్లి సోమయ్య జంగారెడ్డి గూడెం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు సుమారు 7 ఎకరాలు స్థలం ఉచితంగా అందజేశారు. సోంబాబు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపానికి ఎకరం స్థలం ఉచితంగా అందచేశారు. ఈ అవార్డు అందుకున్న సోంబాబుకు పట్టణానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, ఆర్య వైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియచేశారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర - గణపవరం: తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిన పొట్టి శ్రీరాములు ఘనుడు అని రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్, వర్తక సంఘం అధ్యక్షులు రుద్రరాజు వెంకట సూర్యనారాయణ (ఆర్ వి ఎస్ రాజు) అన్నారు. బుధవారం గణపవరం శ్రీ కన్యకా పరమేశ్వరి వర్తక సంఘ భవనంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలుగుతల్లికి, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ఉపాధ్యక్షులు వంకాయల రామారావు, మాదేటి సురేష్ కుమార్, సెక్రటరీ నడిపల్లి రాంపండు, వర్తక సంఘం సభ్యులు, మానస పాల్గొన్నారు.

టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర -ఏలూరు: టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని తెదేపా ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ అన్నారు. గురువారం స్థానిక మూడవ డివిజన్లో జాలా బాలాజీ ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు మినీ మేని ఫెస్టో ద్వారా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను కరపత్రాలతో అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాలా బాలాజీ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో జగన్ విఫలం చెందారని విమర్శించారు.పేద, బడుగు, బలహీన వర్గాలను అధిక ధరలతో నడ్డి విరుస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు విడుదలతో ప్రజలలో స్పందన చూసి వైసిపి నేతలకు పిచ్చి పరాకాష్టకు చేరుకుందని విమర్శించారు. నిజం, న్యాయం ఎప్పటికైనా గెలుస్తాయన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ప్రజలకు మంచి రోజులు రానున్నాయని తెలిపారు. అనంతరం ఎస్ కె మేరంబి, మస్తాన్, షేక్ సుభాని, షేక్ రంజాన్, బి. గోడ నిర్మల, ఓసా సుజాత, తదితరులకు భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లు పంపిణీ చేశారు.

రాష్ట్రస్థాయి ఖురాన్ కంఠస్థ పోటీల పోస్టర్ విడుదల

విశాలాంధ్ర -భీమవరం: యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఖురానిక్ స్టడీస్ ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరిలో విజయవాడ కేంద్రంగా ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీల వాల్ పోస్టర్స్‌ను గురువారం

భీమవరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీల జిల్లా నిర్వాహకులు ముహమ్మద్ సిద్దీఖ్ మాట్లాడుతూ నేడు చెడు అన్నది చాలా సునాయాసంగా అతి వేగంగా ప్రబలిపోయి మానవ జీవితంలోని దాదాపు అన్ని రంగాలలో తిష్టవేసిందన్నారు. మనం నిత్యం ఎదుర్కొంటున్న సామాజిక రుగ్మతలు సమస్యలన్నింటికి మూలకారణం అవినీతి, అనైతికత అని, వీటి నుండి మన పిల్లలను కాపాడటం మనందరి కర్తవ్యమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహించబడే క్వార్టర్ ఫైనల్స్‌లో ఎన్నుకోబడిన 4 గ్రూపుల నుండి 68 మందిని వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 2024లో విజయవాడ నగరంలో జరిగే సెమీ ఫైనల్స్ కు ఎంపిక చేస్తామన్నారు. దాని నుండి 33 మందికి ఫైనల్స్ లో చోటు కల్పించనున్నట్టు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.20,000 , ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000 గా నిర్ణయించారు. జిల్లా స్థాయిలో క్వార్టర్ ఫైనల్ వరకు చేరుకున్న బాల బాలికలకు మెడల్స్, సర్టిఫికెట్, జానిమాజ్, మరియు ఖుర్‌ఆన్ గ్రంథాన్ని బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు 9848677137 సంప్రదించాలని, ఈ నెల 10వ తేదీ లోపు తమ దరఖాస్తులను సమర్పించవలసిందిగా ఆయన కోరారు.కార్యక్రమంలో సయ్యద్ ఫర్హాన్, మహబూబియా, మస్జిద్ ఇమామ్, షేక్ ఫరీద్ బాబా, ఎస్.ఐ.ఓ. పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అనస్, సభ్యులు ముహమ్మద్ తన్వీర్, సయ్యద్ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడే కామవరపుకోట మండలంలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-ఏలూరు: ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జేకేసి గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా కామవరపుకోట మండలంలో ఈ నెల 3వ తేదీ శుక్రవారం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కామవరపుకోట మండలం ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు.శ్రీచిన రాజప్ప ఆర్య వైశ్య కళ్యాణ మండపం,కొత్తూరు చెక్ పోస్టు రోడ్, కామవరపుకోట లో ఈనెల 3వ తేదీ శుక్రవారం ఉదయం గం.10 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించనున్నట్టు తెలిపారు.

నాడు నేడు పనులు 7 రోజులలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర-కాళ్ళ: నాడు నేడు పనులను వారం రోజుల్లో పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు. గురువారం కాళ్ళ మండలం కొపల్లే గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని రూమ్ లు, శానిటేషన్, పరిసరాలను ఆమె పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించి ప్రణాళికబద్ధంగా పనులను పూర్తి చేయాలన్నారు. నాడు-నేడు కింద చేపట్టిన పనులకు సంబంధించి పాఠశాలలు, కళాశాలలో ఏ ఏ మార్పులు చేశారు, వాటి స్థానంలో ఏయే నిర్మాణాలు చేపట్టారు తెలిపేలా స్కూలు మొత్తానికి ప్లాన్ తయారుచేసి, వివరాలతో ప్రదర్శించాలన్నారు. ఆయా పాఠశాలల్లో డ్రైనేజీలు నీటిపారుదలకు ఆటంకం లేకుండా చూసు కోవాలన్నారు. యం బుక్ లు సిద్ధం చేసుకోవాలని, పనులు పూర్తి అయిన పాఠశాలలు బిల్లులు అప్లోడ్ చేసి, పూర్తి స్థాయిలో నివేదికలు సమర్పించాలని ఆమె ఆదేశించారు. మండలంలో 15 పాఠశాలలో నాడు నేడు పనులు పూర్తయ్యాయని, చిన్న చిన్న పనులతో 17 పాఠశాలలు మాత్రమే పెండింగు ఉన్నాయని యంఇవో జిల్లా కలెక్టరు కు వివరించారు. జిల్లా కలెక్టరు స్పందిస్తూ మిగిలిన పనులు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. చివరిగా ఉపాధ్యాయుల ఫేషియల్ అటెండెన్స్, స్కూల్ డ్రాప్స్ పై సమీక్షించారు. పిల్లల హాజరును మధ్యాహ్నం సమయంలో తనిఖీ చేయడంతో పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థిని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, తహశీల్దారు టి.ఏ కృష్ణారావు, మండల విద్యాశాఖ అధికారి జి.కనకరాజు, నాడు- నేడు పనుల ఇంజనీరింగు శాఖ డిఇ వెంకటే శ్వర్లు, ఏఇ యం రమేష్, ప్రధానో పాధ్యాయురాలు. కె. నిర్మలా దేవి, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌ను సందర్శించిన విజిలెన్స్ కమిటీ సభ్యుడు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ గురువారం పరిశీలించారు. ఉదయమే పాఠశాలకు చేరుకుని తొలుత మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల హాజరు తదితర వివరాలను ప్రధాన ఉపాధ్యాయురాలు లోవ కుమారి ని, ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటశాలలో వసతులను, విద్యార్థుల కోసం వండిన వంటకాలను ఆయన పరిశీలించారు. బియ్యం, గుడ్లు, చిక్కీలు, రాగి పిండి వంటి సరుకుల నిల్వలను పరిశీలించారు. సిబ్బంది అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సదుపాయాలను పరిశీలించారు. భోజన వితరణ జరిగే వరకు అక్కడే ఉండి విధానాన్ని గమనించారు. విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, రుచి, మెనూ అమలు, నీటి లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందిస్తే వారు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని, చదువులో రాణిస్తారనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని, అమలులో ఎటువంటి ఇబ్బందులు వున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు విజయకృష్ణ సూచించారు. అనంతరం వినియోగదారుల క్లబ్ ఏర్పాటుపై శిక్షణ పొందిన అధ్యాపకునితో చర్చించారు. ఇప్పటివరకు క్లబ్ ఏర్పాటు చేయకపోవడం పై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిన విద్యార్థులతో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేసి వినియోగదారుల చట్టం గురించి విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. తగిన సూచనలు ఇచ్చారు. క్లాస్ రూమ్‌లో డిజిటల్ సేవలు పరిశీలించి అదనపు పరిజ్ఞానాన్ని పొందేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని ప్రతి విద్యార్థి సక్రమంగా వినియోగించుకోవాలని విజయకృష్ణ కోరారు. తనిఖీలో పరిశీలించిన అంశాలను డిజీఆర్‌ఓకు నివేదిక సమర్పిస్తామని ఆయన అన్నారు.

సాక్ష్యం, అంగన్‌వాడీ పోషణ 2.0 స్కీములో పోస్టులు

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలోని సాక్ష్యం, అంగన్‌వాడీ పోషణ 2.0 స్కీములో ఏడాది ప్రాతిపదికన కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయడానికి జిల్లా కోఆర్డినేటర్, ప్రాజెక్టు అసిస్టెంట్, బ్లాక్ కోఆర్డినేటర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా మహిళా సంక్షేమ సాధికారత శాఖ అధికారి బి.సుజాతరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కోఆర్డినేటర్ ప్రాజెక్టు 30,000 వేతనమని ఐటి, సిఎస్‌ఇ విభాగాల్లో గ్రాడ్యుయేట్, డిప్లొమా చేసి ఉండాలని, కమ్యునికేషన్ స్కిల్, ప్రయాణం చేసే సామర్థ్యం ఉండాలన్నారు. ప్రాజెక్టు అసిస్టెంట్ కు 18,000 వేతనమని, మేనేజుమెంట్, సోషల్ సైన్స్, న్యూట్రిషన్ విభాగాల్లో గ్రాడ్యుయేట్, డిప్లొమా కలిగి ఉండాలన్నారు. బ్లాక్ కోఆర్డినేటర్స్ రెండు పోస్టులున్నాయని రూ.20,000 వేతనమన్నారు. అన్ని పోస్టులకు కనీస వయస్సు 25, గరిష్ట వయస్సు 40 ఏళ్లని ఆమె తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్, ప్రాజెక్టు అసిస్టెంట్ ఒక్కొక్క పోస్ట్ మాత్రమే ఓపెన్ కేటగిరీలో నియామకం జరుగుతుందని, బ్లాక్ కోఆర్డినేటర్స్ రెండు పోస్టులకు గాను ఒకటి ఓపెన్, మరొకటి ఎస్సీ కేటగిరీలో నియామకం జరుగుతుందని ఆమె తెలిపారు. విద్యార్హత సర్టిఫికెట్లను ఎటెస్టేషన్ చేయించి దరఖాస్తులను నవంబర్ 11వ తేదీలోపు జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 202లోని తమ కార్యాలయంలో అందచేయాలని ఆమె తెలిపారు. పోస్టులు రద్దు, పొడిగించడానికి జిల్లా కలెక్టరేట్ కు అన్ని అధికారాలు ఉన్నాయని ఆమె తెలిపారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రిలో ల్యాబ్‌లపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-భీమవరం: లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ల్యాబ్ లు, ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పి.సి అండ్ పి.ఎన్.డి.టి చట్టం అమలుపై సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడినా వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ లింగ నిర్ధారణ పరీక్ష నిషేధిత చట్టం గురించి తెలుసుకుని అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతి ఆడబిడ్డ జన్మించడానికి, ఎదగడానికి, చదవడానికి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఐఎంఈ, పోలీస్ టీంగా ఏర్పడి డెకాయ్ ఆపరేషన్‌లను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతగా మెలగాలని, లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు వారి దృష్టికి వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 120 అల్ట్రా స్కానింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వాటిలో ప్రభుత్వం ఆస్పత్రిలో 15, ప్రైవేట్ ఆస్పత్రిలలో 105 ఉన్నాయన్నారు. కొత్తగా అల్ట్రా స్కానింగ్ సెంటర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ల్యాబ్లు, హాస్పటల్ ను పక్కాగా తనిఖీ చేయాలని, నిబంధనలను అతిక్రమిస్తే తీసుకునే చర్యలపై ముందుగానే తెలియ చెప్పాలన్నారు. సమాజంలో ఆడ, మగ అంతరాలు తొలిగెందుకు సంబంధిత వైద్యాధికారులు ప్రజలలో విస్తృత అవగాహన పెంచేలా నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బరాజు, డి.ఎం అండ్ ఎస్.హెచ్ ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, అడిషనల్ డిఎం హెచ్ ఓ డాక్టర్ బి.భాను నాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి, ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ డాక్టర్ ఎం.ఎస్.వి.ఎస్ బద్రి రాజు, మెడికల్ ఎక్స్పర్ట్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం. సుబ్బలక్ష్మి, న్యాయ సలహాదారు అడ్వకేట్ వి.సత్య రవి, ప్రీడియట్రీషియన్ డాక్టర్ కే.ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు యు.వి.రమణ రాజు, ఐఎంఏ సభ్యులు డాక్టర్ శంకర్ కుమార్, డాక్టర్ జి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాటవరంలో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని కాటవరం గ్రామంలో గురువారం రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి అధ్వర్యంలో 'బాబు షురిటీ - భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా బొడ్డు వెంకటరమణ చౌదరి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ టిడిపి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే 2024 ఎన్నికల్లో టిడిపి గెలవాలని తద్వారా రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టూరి రంగారావు, గుడపాటి శ్రీనివాస్(బాబీ) మొదలగు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవీ నవరాత్రులు ముగింపు సందర్భంగా దేవరపల్లి మూడు బొమ్మల సెంటర్ వద్ద గల సౌభాగ్య దుర్గంబిక ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గమ్మ అమ్మవారిని భారీ స్థాయిలో ఊరేగింపు నిర్వహించారు గురువారం ఉదయం దేవరపల్లి ఎంపీపీ కెవికె దుర్గారావు సర్పంచ్ కడిమి వీర కుమా రీలు కొబ్బరికాయలు కొట్టి ఊరేగింపుని ప్రారంభించారు దేవి నవరాత్రులు పర్వదినాలలో పూజలు అందుకున్న దుర్గమ్మ వారిని బాణసంచా విచిత్ర వేషధారణ బ్యాండ్ మేళాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక వాహనంపై ఉంచి మూడు బొమ్మల సెంటర్ నుండి మెయిన్ రోడ్డు సినిమాలు సెంటర్ బీసీ ఏరియా త్రినాథ్ థియేటర్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు సర్పంచ్ కడిమి వీర కుమారి, వైసీపీ నేతలు మాధవరపు వెంకటేశ్వరరావు, పచ్చ రాంగోపాల్ , భక్తులు పాల్గొన్నారు.

4న రాజోలు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో నవంబర్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు రాజోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో నిమ్మగడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ కేతా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆమె సూచించారు. అలాగే సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఈ సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

జనసేనలోకి గొరగపూడి

విశాలాంధ్ర - సామర్లకోట : కాకినాడ జిల్లా సామర్లకోటలో రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ చాంబర్ మాజీ అధ్యక్షుడు గొరగపూడి చిన్నయ్య దొర త్వరలో జనసేన పార్టీలో పవన్ కళ్యాణ్ సమ క్షంలో చేరనున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పై ఎంపీ విజయసాయి రెడ్డి చులకనగా మాట్లాడడం ఏమాత్రం మంచిది కాదన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలన్నారు.

4న వికాస్ జాబ్ మేళా

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : "వికాస" ఆధ్వర్యంలో నవంబర్ 4 వ తేదీ శనివారం "వికాస" కార్యాలయం, కలెక్టరేట్, రాజమహేంద్రవరం"లో "జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.లచ్చారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో వెస్ట్ సైడ్ కంపెనీలో సేల్స్ అసోసియేట్, రిలయన్స్ రిటైల్లో పికింగ్ ప్యాకింగ్, సోలారా యాక్టివ్ ఫార్మాసైన్సెస్ ప్రొడక్షన్ టెక్నిషియన్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ (ప్రొడక్షన్), శ్రీకాళహస్తి పైప్స్ లి?, ఇండో ఎంఎం కంపెనీలో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు. పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో, డిగ్రీ ఉత్తీర్ణులైన 30 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000 నుండి రూ. 20,000 వరకు జీతం ఇన్సెంటివ్స్, భోజనం, వసతి రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 4 వ తేదీ శనివారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్ (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా) రాజమహేంద్రవరం" వద్ద ఉదయం 9.30 గంలకు సర్టిఫికెట్స్ జెరాక్స్ ల తో నేరుగా హాజరుకావలెనని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 7660823903, సంప్రదించాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట శాసన సభ్యులు ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం ఆలమూరు మండలంలోని చొప్పెళ్ల గ్రామ శివారు శ్రీరామ్ నగర్ కాలనీలో సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనీయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఎమ్మెల్యే చిర్ల ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ మంతటా పర్యటించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం ప్రజాదరణ పొందుతుందని తెలియజేశారు. అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా అధికారులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతా మహాలక్ష్మి రాంబాబు, మండల వైకాపా కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, గుణ్ణం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - సామర్లకోట : ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారని ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అయ్యరకా కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం సామర్లకోట అల్లంవారి వీధి సచివాలయ పరిధిలో యార్లగడ్డ ఆక్కిరాజు మున్సిపల్ హైస్కూల్‌లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమానికి రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి, సీనియర్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణలు హాజరై రోగులకు మందుల కిట్లను అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని దానిలో భాగంగానే ప్రతీ ఒక్కరికీ మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో జగనన్న సురక్షా కార్యక్రమం ద్వారా ప్రతీ ఇంటికి వెళ్లి వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేయడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ సురక్షా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ రామారావు, వైద్యులు, మెడికల్ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు

విశాలాంధ్ర - పిఠాపురం రూరల్ : ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు అన్నారు. గురువారం పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబత్తుల కామేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ బుర్ర అనుబాబు, యువజన అధ్యక్షులు కోప్పన శివనాథ్, రాపర్తి సర్పంచ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీకి విశేష స్పందన

విశాలాంధ్ర - మామిడికుదురు : బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో టీడీపీ అధిష్టానం తలపెట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అన్నారు. ఇటీవలే అధికార పార్టీ కుట్రపూరిత చర్యల ద్వారా ప్రతిపక్షాల పై తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్టులు చేశారని, దీంతో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం మరింత దూకుడుగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తద్వారా ప్రజల్లో పార్టీని మరింత బలంగా తీసుకువెళ్లేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. తెలుగు దేశం పాలన సమయంలో ఉన్న పరిస్థితులను ప్రజలకు వివరించటం ద్వారా రాబోయే రోజుల్లో భవిష్యత్‌కు గ్యారంటీ అనే భరోసా కల్పించేందుకు పని చేయాలని చంద్రబాబు భావిస్తున్నట్లుగా చెబుతున్నామన్నారు.

ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - నిడదవోలు : ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని శెట్టిపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో రోగుల ఇంటి వద్దకే వైద్యులు వచ్చి చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. ఎంతో ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని పేదల చెంతకు చేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కే దక్కుతుందన్నారు. శిబిరంలో 540 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు అయినీడి పల్లారావు, జడ్పీటీసీ కోయ్యే సూరిబాబు, ఎంపీపీ తిరుమళ్ళభాగ్యలక్ష్మి ,సర్పంచ్ జద్దు శ్రీలక్ష్మి రాంబాబు, ఎంపీటీసీ బయ్యేకృష్ణబాబు, కార్యదర్శి పి. లక్ష్మీనారాయణ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం హెటల్ కౌస్తుభలో జరిగింది. సమావేశం అనంతరం 2023-2027 వ్యవధికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. చీఫ్ ప్యాట్రన్‌గా వి సత్యనారాయణ రెడ్డి (వివిఎస్), అధ్యక్షుడుగా నల్లిబిల్లి వెంకట సాయిబాబు(బీజేపీ సాయి), కార్యదర్శిగా వి అఖిల, కోశాధికారిగా పి సుబ్బారావు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా ఎమ్ మణి కుమార్, ఉపాధ్యక్షులుగా వి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా ఎమ్ గంగా భవాని, వెంకట సిద్ధార్థ రావులను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతుందని రాష్ట్ర సంఘ ఎన్నికల అధికారి కె జయరావు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ పరిశీలకునిగా అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్ పాల్గొన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా వి నీలిమ, అడ్వైజర్‌గా కె. మౌని నియమితులయ్యారు.

మద్యపాన నిషేధం తుంగలో తొక్కిన ప్రభుత్వం



విశాలాంధ్ర - కలిదిండి: దశల వారీగా మద్య పాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మద్య పాన నిషేధం హామీని వైసిపి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండిలో మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాసిరకం మద్యం ఏరులై పారుతున్నదన్నారు. నాసిరకం బ్రాండ్లతో ప్రజల జీవితాలతో వైసిపి ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి గూడవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో లిక్కర్ పాలసీ చాలా పారదర్శంగా జరిగిందని, ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చంద్రబాబు నాయుడు చేశారని తెలిపారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు లంకా. రత్నారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అమలుపరుస్తున్న మద్యం స్కీం మీద సిబిఐ చేత విచారణ చేయాలని ఆన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నల్లి బోయిన భోగేశ్వర రావు, పరస రాజేష్, బస్వాని హేమ సుందర నరసింహ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో దోమల నివారణ

విశాలాంధ్ర - గణపవరం: సమిష్టి కృషితో దోమలను నిర్మూలించవచ్చునని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సంతోష్ నాయుడు, పి. కిరణ్మయి అన్నారు. గురు వారం గణపవరం సచివా లయం2లో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ సమిష్టి కృషితో దోమలవ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మూలిద్దామని నినాదాలు చేశారు. సిహెచ్‌ఓ జె. విల్సన్ బాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి.ఆశాజ్యోతి, ఏపిఎం ఆర్. రమాదేవి, ఆరోగ్య సహాయకులు ఎంఎస్ యోహాన్, జి. శ్రీనివాసరావు, వేణు, నల్లయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తూరంగిలో నాడు-నేడు

విశాలాంధ్ర - కాకినాడ : కోట్లాది రూపాయలు వెచ్చించి తూరంగి గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్న మాజీ మంత్రి, వైకాపా కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకు వైకాపా సీనియర్ నాయకులు బంగారం వెండి మరియు డైమండ్స్ వర్తక సంఘం అధ్యక్షులు అనిశెట్టి రామకృష్ణ, మాజీ మండల వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులు పులగల శ్రీనుబాబులు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో గురువారం సిసి రోడ్డును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, సచివాలయ భవనాలు, డ్రైన్లు, కమ్యూనిటీ భవనాలు పైపులైన్లు నాడు నేడులో స్కూల్స్ అభివృద్ధి చేయడమే కాకుండా, పంచాయతీ ప్రధాన రహదారి నాడు చినుకు పడితే వర్షం వస్తే మునిగిపోయే లోతట్టు ప్రాంతం నేడు ఎమ్మెల్యే కన్నబాబు ఆదేశాలతో గ్రామ ప్రజల కోరిక మేరకు సిసి రోడ్డు వేసి సుందరీకరణ చేసిన సందర్భంగా సీసీ రోడ్డుకు కురసాల కన్నబాబు స్ట్రీట్ అని నామకరణం చేయాలని గ్రామస్తుల సమక్షంలో పంచాయతీ అధికారి పిడుగు పాండురంగారావుకు వినతి పత్రాన్ని ఇచ్చినట్టు తెలిపారు.